
MRR 69 TV
అవినీతిపై అక్షర సమరం
మన అంకుశం
సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 308 | సోమవారం 8 సెప్టెంబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-

## 10న 'అనంత'లో సూపర్ సిక్స్

# విజయోత్సవ సభ

**భద్రతపై డీజీపీ క్షేత్రస్థాయి పరిశీలన**

**సభ ఏర్పాట్లను పరిశీలించిన ప్రజాప్రతినిధులు**



**(అంకుశం ప్రతినిధి, అనంతపురం ,సెప్టెంబర్ 8):**
కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించి అనంతపురంలో ఈనెల 10న విజయోత్సవ సభ నిర్వహించనున్నారు. ఈ సభకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ హాజరవుతున్నారు. ఈ సందర్భంగా భద్రతా ఏర్పాట్లకు సంబంధించి డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, డీఐజీ సిమోషి, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల ఎస్పీలు జగదీష్, రత్న ఇతర పోలీసు అధికారులు సహా ప్రాంతాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సభా వేదిక ప్రాంగణం, ప్రత్యేక గ్యాలరీలు, హెలిప్యాడ్,వాహన పార్కింగ్ స్థలాలు పరిశీలించి వివిధ ఏర్పాట్ల అంశాలపై చర్చించారు. ఏర్పాట్లకు సంబంధించి రాష్ట్ర ఆర్థిక, వాణిజ్య శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. విజయోత్సవ సభకు పెద్ద ఎత్తున ప్రజలు - మిగతా2లో





## రూ.553 కోట్లతో విశాఖకు

# నూతన ప్రాజెక్ట్



- సీఎం సమక్షంలో జీవీఎంసీ-ఐఎఫ్‌సీ మధ్య కుదిరిన ఒప్పందం
- దేశంలో ఐఎఫ్‌సీ రుణం పొందిన తొలి కార్పొరేషన్‌గా జీవీఎంసీ

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**
విశాఖ నగరాభివద్ధి కోసం అంతర్జాతీయ ఆర్థిక సంస్థ నుంచి విశాఖపట్నం మహానగర పాలక సంస్థ రుణం తీసుకునేందుకు సంబంధించి ఐఎఫ్‌సీ-జీవీఎంసీ అధికారులు మధ్య ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఒప్పందం జరిగింది. అనంతరం జీవీఎంసీ అధికారులు ముఖ్య మంత్రితో సమావేశమై త్వరలో చేపట్టే అభివద్ధి ప్రాజెక్టు వివరాలను వెల్లడించారు. ఈ ఒప్పందంతో భారత దేశంలో మొదటిసారిగా అంతర్జాతీయ ఆర్థిక సంస్థ నుంచి ప్రత్యక్ష రుణం పొందిన మున్సిపల్ కార్పొ రేషన్‌గా జీవీఎంసీ నిలిచిందని అధికారులు తెలిపారు. విశాఖపట్నంలోని మధురవాడ జోన్%-%2లో ఆధునిక మురుగునీటి వ్యవస్థను ప్రాజెక్టులో భాగంగా అభివద్ధి చేయనున్నారు. దీనికి మొత్తం రూ.553 కోట్లు వ్యయం అయ్యే ఈ ప్రాజెక్టులో రూ.498 కోట్లు ఐఎఫ్‌సీ రుణంగా ఇవ్వనుంది. మిగిలిన మొత్తంలో అమత్ 2.0 నుంచి - మిగతా3లో

## ఐఏఎస్ ఆఫీసర్ల బదిలీ

**టీటీడీ ఈవోగా అనిల్‌కుమార్ సింఘాల్**
**జీఏడీ కార్యదర్శిగా శ్యామలరావు**
















**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**
ఆంధ్రప్రదేశ్‌లో 11 మంది సీనియర్ ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు తితిదే ఈవోగా అనిల్‌కుమార్ సింఘాల్‌ను ప్రస్తుతం ఈవోగా ఉన్న శ్యామలరావును జీఏడీ ముఖ్యకార్యదర్శిగా నియమించింది. అంతేకాకుండా.. రోడ్లు భవనాలు ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కష్ణబాబు, రెవెన్యూ, ఎక్సైజ్ ప్రిన్సిపల్ సెక్రటరీగా ముఖేశ్‌కుమార్ మీనా, మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా సీహెచ్ శ్రీధర్, అటవీ, పర్యావరణశాఖ కార్యదర్శిగా కాంతిలాల్ దండేను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా అనంతరామ్, కుటుంబ సంక్షేమశాఖ కార్యదర్శిగా సౌరభ్ గౌర్, ఆంధ్రప్రదేశ్ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా ప్రవీణ్ కుమార్, పరిశ్రమలు, కార్మికశాఖ కమిషనర్‌గా శేషగిరిబాబు, రెవెన్యూ (ఎండోమెంట్) కార్యదర్శిగా హరి జవహర్‌లాల్ నియమితులయ్యారు.

## తిరుమల వెంకన్న ఆలయంలో దర్శనం ప్రారంభం


**అంకుశం న్యూస్ తిరుమల సెప్టెంబర్ 8**



తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శనం చంద్రగ్రహణం అనంతరం ఈరోజు ప్రారంభమైంది ముగిసిన చంద్ర గ్రహణం ఉదయం 8.30 నుండి యధావిధిగా అన్నప్రసాద వితరణశ్రీవారి ఆలయంలో సోమవారం ఉదయం 6 గంటల నుండి భక్తులకు దర్శనం ప్రారంభమైంది. ఆదివారం రాత్రి 9.50 నుండి 1.31 గంటల వరకు చంద్ర గ్రహణం ఉన్న కారణంగా ముందుగా నిర్ణయించిన ప్రకారం సాయంత్రం 3.30 గంటలకు ఆలయం తలుపులు మూశారు.దాదాపు 12 గంటల అనంతరం సోమవారం ఉదయం 3 గంటలకు ఆలయ తలుపులు తెరిచారు. ఆలయ శుద్ధి, పుణ్యాహవచనం, కైంకర్యాలు నిర్వహించారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు. అన్నప్రసాద వితరణ ప్రారంభం చంద్ర గ్రహణం కారణంగా ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు మూసివేసిన మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం కాంప్లెక్సును 7.30 గంటలకు తెరిచారు. వంటశాల శుద్ధి అనంతరం ఉదయం 8.30 గంటల నుండి భక్తులకు అన్నప్రసాద వితరణ ప్రారంభమైంది.

## సమాచార కమిషన్ విచారణ ఇక ప్రత్యక్ష ప్రసారం

**ప్రారంభించిన గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్**




**(అంకుశం, విజయవాడ, సెప్టెంబర్ 8)**
రాష్ట్ర సమాచార కమిషన్ రెండవ అప్పీళ్లు మరియు ఫిర్యాదుల విచారణల ప్రత్యక్ష ప్రసారాన్ని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ ఎస్. అబ్దుల్ నజీర్ సోమవారం రాజ్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో - మిగతా2లో

# మహిళలు, బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**–జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్.రాజశేఖర్**




**రాప్తాడు, అంకుశం న్యూస్, సెప్టెంబర్ 8:** నేటి ఆధునిక సమాజంలో మహిళలు, బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి ఎన్.రాజశేఖర్ సూచించారు. రాప్తాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం సాయంత్రం మహిళలు, బాలికల చట్టాలు, సాధికారత చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుత సమాజంలో బాలికలు, మహిళలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని, అయినప్పటికీ వివక్ష, లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్నారన్నారు. ఆపద సమయంలో కోర్టులను ఆశ్రయించి రక్షణ పొందవచ్చన్నారు. మహిళలపై అసభ్య ప్రవర్తన, వేధింపులు, సైబర్ స్టాకింగ్ వంటి నేరాలకు సంబంధించిన చట్టాలున్నాయన్నారు. గృహ హింస నుండి మహిళల రక్షణ చట్టం 2005 గృహ హింసకు గురైన మహిళలకు రక్షణ కల్పిస్తుందన్నారు. 1961 వరకట్న నిషేధ చట్టంలోని, సెక్షన్ 3,4 వంటివి వరకట్న వేధింపుల నివారణకు సంబంధించినవన్నారు. బాలికల సంరక్షణకు, వారి హక్కులను కాపాడటానికి బాల్య వివాహాల నిరోధక చట్టం ఉపయోగ పడుతుందన్నారు. మహిళల శ్రేయస్సు, పోషణ, భద్రత మరియు సాధికారత కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మిషన్ శక్తి అమలు చేస్తోందన్నారు. మహిళల రక్షణకు సంబంధించిన నిర్భయ చట్టం అమల్లో ఉందన్నారు. కార్యక్రమంలో మిషన్ కోఆర్డినేటర్ డాక్టర్ బీఎన్ శ్రీదేవి, చైల్డ్ హెల్ప్ లైన్, 1098 జిల్లా కోఆర్డినేటర్ కృష్ణమాచారి, వన్ స్టాప్ సెంటర్ మేనేజర్ శాంతామణి, డీఎల్ఎస్ఏ డిఫెన్స్ కౌన్సిల్ యు. మహేష్, ఐసీడీఎస్ సీడీపీఓ ఉమాశంకరమ్మ, సూపర్వైజర్లు నాగరత్న, హేమలత, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబు సభలో రాప్తాడు సత్తా చాటాలి





**– అనంతపురం రూరల్ మండల టీడీపీ నాయకులతో రాష్ట్ర అధ్యక్షుడు పల్లా కీలక సమావేశంలి**

**– పరిటాల సునీత క్యాంపు కార్యాలయంలో కీలక నాయకుల భేటీ**

**– రూరల్ మండల నాయకులు కీలక పాత్ర పోషించాలన్న పల్లా, సునీత, శ్రీరామ్, ఏలూరి**

**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 8 :**సీఎం చంద్రబాబు సభలో రాప్తాడు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలిరావాలని రాప్తాడు తెలుగుదేశం పార్టీ సత్తాను చాటాలని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ నేపథ్యంలో అనంతపురం రూరల్ మండల నాయకులకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కీలక సూచనలు చేశారు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు ఏలూరు సాంబశివరావు, మన్నే సుబ్బారెడ్డి, ఆదోని కృష్ణమ్మ, పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు. సభకు ఇక ఒక్కరోజు మాత్రమే గడువు ఉండటంతో నాయకులు క్షేత్రస్థాయిలో జన సమీకరణ పై చర్చించారు. అనంతపురం నగరంలో సభ ఉండటంతో రూరల్ వారికి చాలా దగ్గరగా.. అందునా రూరల్ మండలం చాలా పెద్దది కాబట్టి జనం ఎక్కువగా తరలి వచ్చేలా చూడాలని రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు సూచించారు. దీనిని ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు 164 మంది ఎమ్మెల్యేలు మీ సభలో పాల్గొంటారు కాబట్టి ఇది మనకు ఎంతో ప్రతిష్టాత్మకమని ఆయన సూచించారు. మరోవైపు పరిటాల సునీత మాట్లాడుతూ గడిపిన ఎన్నికల్లో రూరల్ మండలంలో భారీ మెజార్టీతో గెలిపించాలని... అధికారంలోకి వచ్చిన తర్వాత మన ప్రాంతంలో జరుగుతున్న అతిపెద్ద సభ కావడం వల్ల... దీనిని విజయవంతం చేసే బాధ్యత మనపై ఎక్కువగా ఉందన్నారు. రూరల్ మండలం నుంచి 20వేల మందికి తగ్గకుండా జనం వచ్చేలా చూడాలని నాయకులకు సూచించారు. సభకు వచ్చేవారికి ప్రత్యేకంగా సూచనలు చేశారు. సూపర్ సిక్స్ పథకాలు ప్రజలందరికీ అందుతున్న నేపథ్యంలో ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో తరలి వచ్చేలా చూడాలన్నారు.

## 'అసుర.. అసుర.. భూబకాసుర'..

# 400కోట్ల విలువైన ఆలయ భూములపై కన్నేసిన చంద్రబాబు



**తాడేపల్లి:** ముఖ్యమంత్రి చంద్రబాబు భూబకాసురుడుగా మారాడని, ఆఖరికి ఆలయ భూములను సైతం వదలకుండా అయిన వారికి కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నాడని మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ మండిపడ్డారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ మచిలీపట్నం గొడుగుపేట వేంకటేశ్వరస్వామికి చెందిన రూ.400 కోట్ల విలువైన ఆలయ భూములను ఎగ్జిబిషన్ గ్రౌండ్, గోల్ఫ్‌క్లబ్‌ల ముసుగులో కావాల్సిన వారికి దారాదత్తం చేసేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ హిందూసమాజం సహించదని హెచ్చరించారు. ఆలయ భూములను కాజేసేందుకు రాత్రికి రాత్రే చదును చేసే కార్యక్రమాన్ని కూడా ప్రారంభించడం దారుణమని అన్నారు. చంద్రబాబు అండతో, ఎంపీ కేశినేని చిన్ని చేస్తున్న ఈ దురాగతాన్ని న్యాయపోరాటం ద్వారా అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ఇంకా ఆయనేమన్నారంటే... హిందూ ధర్మాన్ని పరిరక్షిస్తామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, విలువైన ఆలయ భూములను పద్ధతి ప్రకారం తమ వారికి దోచిపెట్టడమే లక్ష్యంగా పనిచేస్తోంది. మచిలీపట్నంలోని గొడుగుపేట వేంకటేశ్వర స్వామి ఆలయానికి చెందిన 40 ఎకరాల భూమిని నిబంధనలకు విరుద్ధంగా ఎగ్జిబిషన్ గ్రౌండ్, గోల్ఫ్ క్లబ్‌లకు ఎలా కేటాయిస్తారు? గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో శిధిలావస్థకు చేరిన ఈ ఈ ఆలయ అభివృద్ధికి రూ.1.80 లక్షలు కేటాయించి వైయస్ జగన్ జీర్ణోద్ధరణ చేశారు. నేడు కూటమి ప్రభుత్వం మాత్రం విలువైన ఆ ఆలయ భూములు కబ్జా చేసేందుకు కలెక్టర్‌ని అడ్డం పెట్టుకుని పావులు కదుపుతోంది. రైతులు వ్యవసాయం చేసుకునేందుకు కౌలుకిచ్చిన ఈ భూముల్లో టీడీపీ ఎంపీ కేశినేని చిన్ని ఆదేశాలతో రాత్రికిరాత్రే కంకర, మట్టి, ఇసుక తరలించి లెవలింగ్ చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా చేసిన ఈ భూకేటాయింపులను హిందూ ధర్మపరిరక్షణ సంఘాలు చూస్తూ ఊరుకోవు. ఒక్క గజం భూమి కూడా కబ్జా కానివ్వం. ఈ భూముల వ్యవహారంపై అవసరమైతే న్యాయస్థానాల్లోనే వైఎస్సార్‌సీపీ పోరాడుతుంది.

**సనాతన ధర్మ పరిరక్షకులు దీనిపై స్పందించాలి:**

మచిలీపట్నంలో గొడుగుపేట వేంకటేశ్వరస్వామి ఆలయానికి చెందిన సుమారు 40 ఎకరాల భూమిని దోచుకోవడానికి కుట్రలు చేస్తున్నారు. అందులో భాగంగా 35 ఎకరాలు ఎగ్జిబిషన్ గ్రౌండ్ పేరిట, మరో 5 ఎకరాలను గోల్ఫ్ క్లబ్ ఏర్పాటు పేరిట భారత్ గోల్ఫ్ ప్రైవేట్ లిమిటెడ్‌కి కేటాయించాలని సూచిస్తూ స్వయంగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ప్రిన్సిపల్ సెక్రటరీకి లేఖ రాయడం అనుమానాస్పదంగా కనిపిస్తోంది. సీఎం చంద్రబాబు అండతో స్థానిక ఎంపీ కేశినేని చిన్ని ఆదేశాలతో కలెక్టరే ఈ భూపందేరం వ్యవహారాన్ని దగ్గరుండి నడిపిస్తున్నారు. కూటమి నాయకులు ఆలయ భూములను కాజేస్తున్నారని మేం చేసే ఆరోపణలు కాదు.. టీడీపీ అనుకూల పత్రిక ఆంధ్రజ్యోతిలో కూడా 'అయ్యో సామీ' పేరిట కథనం ప్రచురించింది. విజయవాడ ఉత్సవ్ పేరుతో ఎగ్జిబిషన్ గ్రౌండ్ కోసం దేవాదాయ శాఖ భూములిచ్చేయడాన్ని వైఎస్సార్‌సీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. సనాతన ధర్మానికి బ్రాండ్ అంబాసిడర్లుగా ప్రచారం చేసుకునే బీజేపీ నాయకులు, ఆలయ భూములను అప్పనంగా కట్టబెట్టేస్తుంటే చోద్యం చూడటం ఆశ్చర్యకరమైన విషయం. దీనికి బీజేపీ అధ్యక్షుడు మాధవ్, ఎంపీ పురంధీశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు సమాధానం చెప్పాలి. రిక్రియేషన్ ముసుగులో పేకాట ఆడుకోవడం కోసం భూములు కట్టబెట్టేస్తుంటే పవన్ కళ్యాణ్ ఎందుకు స్పందించడం లేదు? ఎన్నికల్లో ఓట్ల కోసమే దేవుడి పేరు వాడుకుంటారా?

ఆలయ అభివృద్ధికి రూ.1.80 కోట్లు కేటాయించిన వైఎస్ జగన్:

కలెక్టర్ లేఖ రాసిందే తడవుగా రాత్రికి రాత్రే ఈ ఆలయ భూములను చదును చేసేశారు. ఇప్పటికే ఆ భూములను వేలం ద్వారా పలువురు రైతులు కౌలుకు పొందారు. బొర్రా రవికి ఏడెకరాలు, అబ్బూరి శ్రీనివాసరావు, అనుముల రామారావుకి, ఈపూరు నాగమల్లేశ్వరరావు అనే వ్యక్తులకు వ్యవసాయం చేసుకోవడానికి మే 15న కౌలుకు అనుమతులు ఇచ్చారు. వారి కౌలు గడువు ముగియక ముందే ఆఘమేఘాల మీద ఈ భూములను స్వాధీనం చేసుకుని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, గోల్ఫ్‌కోర్ట్‌లకు అప్పగించే ప్రయత్నం చేస్తున్నారు. 2017 లోనే ఈ ఆలయ భూములు కాజేయాలని టీడీపీ నాయకులు స్కెచ్ వేసుకున్నారు. అందులో భాగంగానే శ్రీ వేకంటేశ్వరస్వామి ఆలయాన్ని విజయవాడ దుర్గగుడికి అడాప్ట్ చేశారు. ఈ నేపథ్యంలో 2019లో టీడీపీ ఓడిపోవడంతో ఈ దోపిడీకి బ్రేకులు పడ్డాయి. ఆ తర్వాత నాటి మంత్రి పేర్ని నాని ఆధ్వర్యంలో అమ్మవారి ఆలయం పరిధి నుంచి తిరిగి దేవాదాయ శాఖ పరిధిలోకి ఈ భూములను తీసుకొచ్చారు. పాడుపడిపోయి, దూపదీప నైవేద్యాలకే కరువైన ఈ గుడికి నాటి సీఎం వైయస్ జగన్ రూ.1.80 కోట్లు కేటాయించి చినజీయర్ స్వామితో అభివృద్ధి పనులు ప్రారంభింపజేశారు. ఒకపక్క మేం హిందూ ధర్మాన్ని పరిరక్షించేలా ఆలయాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తుంటే, కూటమి నాయకులు మాత్రం ఆలయాల పేరిట ఉన్న విలువైన భూములపై కన్నేసి దోచుకునే పనిలో పడ్డారు.

అమరావతిలో వేల ఎకరాలు ఉన్నాయి కదా ఏమయ్యా సనాతనీ మాట్లాడు..

**ఆలయ భూముల పరిరక్షణకు న్యాయపోరాటం:**

ఏదైనా భూకేటాయింపులు నిబంధనల ప్రకారం జరగాల్సిందే. ఇష్టారాజ్యంగా కేటాయింపులు చేస్తామంటే వైఎస్సార్‌సీపీ చూస్తూ ఊరుకోదు. బీజేపీ, వీహెచ్‌పీ మాతో కలిసొచ్చినా రాకోపోయినా పర్లేదు.. భూకేటాయింపులు ఆగేదాకా పోరాడతాం. జరగని తప్పులు జరిగినట్టుగా చూపించడానికి దీక్షలు చేసిన పవన్ కళ్యాణ్, తాను భాగస్వామిగా ఉన్న కూటమి ప్రభుత్వంలో ఇన్ని దారుణాలు జరుగుతుంటే చూస్తూ కూర్చోవడంపై అనుమానాలు కలుగుతున్నాయి. దీనిపై వైయస్సార్సీపీ తరఫున న్యాయపరంగా పోరాడతాం. భూమిని చదును చేయడానికి ఇసుక, కంకర, మట్టి తరలించిన వారి మీద క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. ఒక్క గజం స్థలం అన్యాక్రాంతమైనా ఊరుకునేది లేదు. పనులను అడ్డుకుంటున్న దేవాదాయ శాఖ అధికారులను ఎంపీ కేసినేని చిన్ని మనషులు బెదిరిస్తున్నారు. పోలీసులు దీనిపై తక్షణం కలగజేసుకుని చదును చేసే పనులు ఇక్కడితే ఆపేయించాలి.

## 10న 'అనంత'లో సూపర్ సిక్స్ విజయోత్సవ సభ

-మొదటిపేజీ తరువాయి

స్వచ్ఛందంగా తరలి వస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మొదటి సంవత్సరంలోనే ప్రజలకు అందించిన నేపథ్యంలో ఈ సూపర్ సిక్స్ %-% సూపర్ హిట్ కతజ్ఞత సభను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంతోపాటు అవసరమైన అభివద్ధి కార్యక్రమాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహాయంతో రాష్ట్రంలో సంక్షేమాన్ని రెట్టింపు చేశామని,15 నెలల పాలన పై అనంతపురంలో జరిగే ఈ బహిరంగ సభలో ప్రజలకు వివరించడంజరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో సాధించిన విజయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తెలుగుదేశం జనసేన ,బిజెపి కషి చేసినట్లు తెలిపారు. సభ వేదిక ఏర్పాట్లను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్, స్టాంప్ శాఖ మంత్రి అనగానిసత్యప్రసాద్ , మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి, రాష్ట్ర విద్యుత్, గనుల శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ , రాష్ట్ర తెలుగుదేశం అధ్యక్షులు పల్ల శ్రీనివాస్ , అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్, మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు, కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ , రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్, జిల్లా తెలుగుదేశం అధ్యక్షులు వెంకటశివుడు, సత్యసాయి జిల్లా అధ్యక్షులు అంజనప్ప తదితరులు పాల్గొన్నారు.

## సమాచార కమిషన్ విచారణ ఇక ప్రత్యక్ష ప్రసారం

-మొదటిపేజీ తరువాయి

ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ, రాష్ట్ర సమాచార కమిషన్ విచారణల ప్రత్యక్ష ప్రసారం కమిషన్ పనితీరులో మరింత పారదర్శకంగా నిర్వహించడానికి చాలా ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్ర సమాచార కమిషన్ కషిని అభినందించారు. కేంద్ర సమాచార కమిషన్ ప్రధాన సమాచార కమిషనర్ హీరాలాల్ సమారియా, న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ రాష్ట్ర సమన్వయకర్త మరియు శాస్త్రవేత్త%-%జి డాక్టర్ ఆర్.కె. పాఠక్, గవర్నర్ ఇ.ఓ. కార్యదర్శి డాక్టర్ ఎం. హరి జవహర్‌లాల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర సమాచార కమిషనర్ ఆర్. మహబూబ్ బాషా ఈ కార్యక్రమంలో కమిషన్ కార్యాలయం నుండి ప్రత్యక్ష ప్రసారం ద్వారా పాల్గొన్నారు.

## రాష్ట్రంలో యూరియా సమస్య లేకుండా చూడండి

-మొదటిపేజీ తరువాయి

అధికారులు సీఎంకు తెలిపారు. యూరియా బ్లాక్ మార్కెటింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం అన్నారు. ఎరువుల కేటాయింపుపై కేంద్రమంత్రి నడ్డాతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. కాకినాడకు వచ్చే నౌకలో 7 రేక్‌ల యూరియా ఏపీకి ఇవ్వాలని సీఎం కోరారు. అందుకు నడ్డా సానుకూలంగా స్పందించారు. రబీ సీజన్‌లో యూరియా పంపిణీకి ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించాలని సీఎం అన్నారు. క్షేత్ర స్థాయికి వెళ్లి ఎరువులపై రైతులకు భరోసా ఇవ్వాలని కోరారు. కర్నూలు మార్కెట్‌లో ఉల్లి కొనుగోళ్లు, మద్దతు ధరపై సమీక్ష నిర్వహించిన చంద్రబాబు.. క్వింటా ఉల్లి ధర రూ.1,200కు తగ్గకుండా చూడాలని స్పష్టం చేశారు. ఒకవేళ తగ్గితే.. మిగిలిన డబ్బును ప్రభుత్వం చెల్లిస్తుందని చెప్పారు. అరకు కాఫీకి సోకిన కాయ తొలుచు తెగులుపై చంద్రబాబు ఆరా తీశారు. ఇతర ప్రాంతాలకు సోకకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తురకపాలెం గ్రామ ఆరోగ్య పరిస్థితిపై నిత్యం సమీక్షించాలని సీఎం ఆదేశించారు.

## రూ.553 కోట్లతో విశాఖకు నూతన ప్రాజెక్ట్

-మొదటిపేజీ తరువాయి

రూ.45.64 కోట్లు, జీవీఎంసీ సొంత నిధులు రూ. 9.36 కోట్లు వినియోగించనుంది. జీవీఎంసీ తన సొంత ఆదాయ వనరుల ద్వారా ఈ రుణాన్ని తిరిగి ఐఎఫ్‌సీకి చెల్లించనుంది. 15 సంవత్సరాల కాలపరిమితి కలిగిన ఈ రుణానికి వడ్డీ రేటు 8.15 శాతం (ఫ్లోటింగ్)గా నిర్ణయించారు. త్వరలో మొదలయ్యే మధురవాడ మురుగునీటి ప్రాజెక్టుతో 100 శాతం అండర్‌గ్రౌండ్ మురుగునీటి నెట్‌వర్క్, ఆధునిక పంపింగ్ %-% లిఫ్టింగ్ స్టేషన్లు, అత్యాధునిక శుద్ధి కేంద్రం %-% నీటి పునర్వినియోగం, రీసైక్లింగ్ చేయనున్నారు. 30 ఏళ్ల జనాభా వద్ధి అవసరాలను దష్టిలో పెట్టుకొని దీనిని డిజైన్ చేశారు. నీటి శుద్ధి వల్ల వ్యాధులు తగ్గడంతో పాటు, భూగర్భజలాలు కలుషితం కావు, పర్యావరణానికి మేలు చేస్తుంది. వరద నీటి నిర్వహణ సాధ్యమవుతుంది. ఈ ప్రాజెక్టు పరిధిలో నివసిస్తున్న రెండున్నర కోట్ల మందికి ఉపయోగకారిగా ఉంటుంది. ఈ ఒప్పందం ద్వారా భారతదేశంలో నగరాల ఆర్థిక స్వయంప్రతిపత్తికి కొత్త దారి చూపినట్టయ్యింది.

## నా కుమారుడు రాజారెడ్డి రాజకీయాల్లోకి వస్తాడు : వైఎస్ షర్మిల

**కర్నూలు :** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఇవాళ ఒక కొత్త విషయాన్ని బయటపెట్టారు. అవసరమైనప్పుడు తన కుమారుడు రాజారెడ్డి రాజకీయాల్లోకి వస్తాడని తేల్చేశారు. కర్నూల్ ఉల్లి మార్కెట్ సందర్శించిన సందర్భంలో షర్మిల ఈ వ్యాఖ్యలు చేశారు. క్వింటా ఉల్లి రూ.600 ధర కూడా పలకడం లేదన్న షర్మిల.. గతం సంవత్సరం క్వింటా ఉల్లి రూ. 4500 ఉందని చెప్పారు. మార్క్ ఫెడ్ ద్వారా రూ. 1200 రూపాయలకు కొనుగోలు చేస్తున్నామని ప్రభుత్వం చెప్తోందని.. అయితే రైతులు ఆరు వందలకే ఎందుకు అమ్ముకుంటున్నారో ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. క్వింటా ఉల్లి రూ. 1200 లకు ఏ ఒక్క రైతు నుంచి కొనుగోలు చేయడం లేదని షర్మిల అన్నారు. ప్రభుత్వం క్వింటా ఉల్లి 2400 రూపాయలకు కొనుగోలు చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన ఇద్దరు ఉల్లి రైతులపై కేసులు పెట్టారని షర్మిల ఎద్దేవా చేశారు.

ఇలా ఉండగా, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తూ వస్తున్న షర్మిల, తన కుమారుడు వైఎస్ రాజారెడ్డి సైతం రాజకీయ రంగంలోకి ప్రవేశించనున్నట్లు ప్రకటించారు. ఈ ప్రకటన రాష్ట్ర రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించింది. ముఖ్యంగా వైసీపీ పార్టీ మీద ఈ ప్రకటన ప్రభావం బాగానే చూపుతోంది. ఈ ఉదయం (2025 సెప్టెంబర్ 8)న కర్నూల్‌లోని ఉల్లి మార్కెట్‌ను షర్మిల తన కుమారుడు రాజారెడ్డితో కలిసి సందర్శించారు. పర్యటనకు ముందు రాజారెడ్డి తన అమ్మమ్మ వైఎస్ విజయమ్మ ఆశీర్వాదం తీసుకున్నారు. ఇది రాజకీయ ప్రవేశానికి సంకేతంగా కనిపిస్తోంది. షర్మిల తన ప్రకటనలో, 'అవసరమైనప్పుడు నా కుమారుడు రాజారెడ్డి రాజకీయాల్లోకి వస్తాడు' అని స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్య రాజారెడ్డి రాజకీయ ఆరంగ్రేటానికి సంబంధించి ఫుల్ క్లారిటీ ఇచ్చింది. వైఎస్ రాజారెడ్డి.. షర్మిల, ఆమె భర్త అనిల్ కుమార్ పెద్ద కుమారుడు. 1996లో పుట్టిన రాజారెడ్డి హైదరాబాద్‌లోని ఓక్‌రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో విద్యాభ్యాసం చేసి, యునైటెడ్ స్టేట్స్‌లో ఉన్నత విద్యను అభ్యసించారు. ప్రస్తుతం ఆయన అమెరికాలో ఒక ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు. రాజారెడ్డి గతంలో తన తల్లి షర్మిల రాజకీయ ప్రచారాలలో పాల్గొన్నారు. ముఖ్యంగా తెలంగాణలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ కార్యక్రమాలలో రాజారెడ్డి చురుగ్గా పాల్గొన్నారు. ఈ నేపథ్యం ఆయన రాజకీయ ఆసక్తిని కూడా సూచిస్తుంది. అంతేకాదు, షర్మిల ఆమె తనయుడ్ని రాజకీయంగా సిద్ధం చేస్తున్నారని కూడా తెలుస్తోంది. రాజారెడ్డి రాజకీయ ప్రవేశం వైఎస్ వారసత్వాన్ని మరో తరానికి విస్తరించేలా చేస్తోంది.

## చంద్రబాబు మద్యం విధానానికి మేం వ్యతిరేకం'

**తాడేపల్లి:** చంద్రబాబును రాజకీయంగా ఎదుర్కోవడానికి తమకు భయం లేదని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు స్పష్టం చేశారు. చంద్రబాబుకు సిట్ అనేది జేబు సంస్థగా మారిపోయిందని విమర్శించారు. ఈరోజు(సోమవారం, సెప్టెంబర్ 8వ తేదీ) తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం నుంచి మాట్లాడిన టీజేఆర్.. ' చంద్రబాబు మద్యం విధానానికి మేం వ్యతిరేకం. చంద్రబాబు హయాంలో మంచి నీళ్లు దొరకవు. మద్యం దొరుకుతుంది. చంద్రబాబు వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానాకి లిక్కర్ కేసు పెట్టారు. ఇది కుట్ర పూరిత లిక్కర్ కేసు. లేని అభూతకల్పనను సృష్టించి జగన్‌కి సన్నిహితులుగా ఉన్నవాళ్లను, ప్రభుత్వంలో పనిచేసిన వారిపై అక్రమంగా కేసులు బనాయిస్తున్నారు.. చంద్రబాబు, లోకేష్ ఆడిస్తున్న కట్టు కథ

# సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభకు
# పెద్ద ఎత్తున మహిళలు కదలి రావాలి





**సీఎం సభకు ధర్మవరం నియోజకవర్గం నుండి అత్యధికంగా మహిళలు తరలి వెళ్దాం**

**ధర్మవరం పట్టణ& రూరల్ మహిళలతో పరిటాల శ్రీరామ్, అమలాపురం ఎమ్మెల్యే ఆనందరావు సమావేశం!**

**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 8:** ఈనెల 10న జరగనున్న సూపర్ సిక్స్సూపర్ హిట్ సభకు పెద్ద ఎత్తున మహిళలు తరలిరావాలని తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్, అమలాపురం ఎమ్మెల్యే ఆనందరావు పిలుపునిచ్చారు. ధర్మవరం పట్టణం, చిగిచెర్ల రోడ్డులోని శ్రీ పద్మావతి కల్యాణమండపం నందు జరిగిన సమావేశంలో పరిటాల శ్రీరామ్, ఎమ్మెల్యే ఆనందరావు తెలుగు మహిళలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున మహిళలు తరలి వెళ్లి సీఎం సభను విజయవంతం చేద్దామని పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు అదేవిధంగా అమలాపురం ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ, అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించి అన్ని సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందజేస్తూ ముందుకు వెళుతున్న నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో జరుగుతున్న సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకు ప్రతి గ్రామ, వార్డు నుండి ప్రతి కుటుంబం నుండి ఒక్కొక్క మహిళను సీఎం సభకు తీసుకు వెళ్లే విధంగా ప్రణాళిక రూపొందించాలని ఆనంద్ రావు పార్టీ మహిళ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. అదేవిధంగా సీఎం సభకు వచ్చే ప్రతి ఒక్కరికి భోజన వసతి ఏర్పాట్లు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, త్రాగునీటి సమస్య కూడా తలెత్తకుండా ప్రతి వాహనానికి త్రాగునీటి బాటిల్స్, వాటర్ ప్యాకెట్లు అందజేయడం జరుగుతుంది అని పరిటాల శ్రీరామ్ తెలియజేశారు. కావున ఈనెల 10న అనంతపురంలో జరగనున్న సీఎం సభను సూపర్ సక్సెస్ చేద్దామని పరిటాల శ్రీరామ్, అమలాపురం ఎమ్మెల్యే ఆనందరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని ధర్మవరం టీడీపీ నాయకులు కమతం కాటమయ్య, పరిసే సుధాకర్, శ్రీ శైలం పురుషోత్తం గౌడ్, అంబటి సనత్, టీడీపీ నాయకులు కొత్త పేట సందా రాఘవ, భీమనేని నాయుడు ఫణి కుమార్, తదితరులు పిలుపు నిచ్చారు.

# సూపర్ హిట్ సభను సూపర్ సక్సెస్ చేద్దాం

**- పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యేలు పరిటాల సునీత, ఏలూరి సాంబశివరావు పిలుపు**

**- సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభకు భారీగా తరలిరావాలని 4మండలాల్లో పార్టీ శ్రేణులతో సమావేశం**

**- వైసీపీ నాయకుల దుష్ప్రచారానికి తెర దించేలా సమాధానం ఇవ్వాలి.. పరిటాల సునీత**





**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 8:** అనంతపురం జిల్లా అనంతపురం నగరంలో సీఎం చంద్రబాబు నాయుడు ఈనెల 10న జరగనున్న సూపర్ సిక్స్ - సూపర్ హిట్ విజయోత్సవ సభను సూపర్ సక్సెస్ చేద్దామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, రాప్తాడు కో-ఆర్డినేషన్ కమిటీ సభ్యులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు, ఏపీ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ మన్నే సుబ్బారెడ్డి, ఆదోని కృష్ణమ్మ పిలుపునిచ్చారు. అనంతపురంలో జరగనున్న సభకు సంబంధించి నాలుగు మండలాల్లో పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. చెన్నేకొత్తపల్లి, రామగిరి, కనగానపల్లి మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయాల్లో, అనంతపురం రూరల్ మండల టీడీపీ నాయకులతో అనంతపురం క్యాంప్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఏ మండలం నుంచి ఎంత మంది వస్తారు.. ఏ గ్రామం నుంచి ఎంత మంది వస్తారు.. వారికి వాహన, భోజన సౌకర్యం తదితర వాటిపై చర్చించారు. ఒక్క రాప్తాడు నియోజకవర్గం నుంచి 50వేల మందికి తగ్గకుండా జనం వస్తారనే అంచనా ఉందని.. అంతకు మించి ఈ సభకు హాజరై దిగ్విజయం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ మనం అధికారంలోకి వచ్చిన నాటికి రాష్ట్రం ఎన్ని కష్టాల్లో ఉందో అంతా చూశారన్నారు. అయినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో శ్రమించి.. ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నారన్నారు. ఇందులో సూపర్ సిక్స్ హామీలు సూపర్ హిట్ చేశారన్నారు. అయితే ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నా.. అది ప్రజలకు చెప్పుకోవడంలో విఫలమవుతున్నారన్నారు. వైసీపీ నాయకుల ఇళ్లలో కూడా పథకాలు తీసుకుంటున్నారని.. కానీ వాటిపై దుష్ప్రచారం మాత్రం ఆగడం లేదన్నారు. ఇక నుంచి అలాంటి వాటికి గట్టిగా సమాధానం చెప్పాలని.. ఈనెల 10న జరగబోయే సూపర్ సభ నుంచి అది మొదలు కావాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గంలో పార్టీ క్రమశిక్షణ చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇక్కడ ఎమ్మెల్యే సునీతమ్మ ఆధ్వర్యంలో అంతా సైనికుల్లా పని చేస్తున్నారన్నారు. పార్టీ కార్యక్రమాలు ఎలా నిర్వహించాలో కూడా తాము నేర్చుకుంటున్నామన్నారు. ఈ ప్రాంతం ఇంత అభివృద్ధి కావడానికి ఎమ్మెల్యే సునీత కారణమన్నది స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఈ ప్రాంతంలో పరిటాల బలం తెలిసే విధంగా సభకు జనం హాజరు కావాలన్నారు. దీనిని ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా తీసుకోవాలన్నారు. మరోవైపు ఏపీ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ మన్నే సుబ్బారెడ్డి ఈనెల 10న జరగబోయే సభకు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ వస్తున్నారన్నారు. ఇంత పెద్ద సభ నిర్వహిస్తున్న నేపథ్యంలో ఇందులో రాప్తాడు నియోజకవర్గం పాత్ర ఎక్కువగా ఉండాలన్నారు. ఈ ప్రాంతంలో పరిటాల కుటుంబాన్ని ఎంత గౌరవిస్తున్నారో నేను కళ్లారా చూశానన్నారు. ఒక మహిళా నాయకురాలు నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ప్రతి చోట ఆర్ఓ ప్లాంట్లు సొంతంగా ఏర్పాటు చేయడం అన్నది చిన్న విషయం కాదన్నారు. ప్రతి కార్యకర్త, నాయకుడు ఇది మనం మాట నిలబెట్టుకున్నందుకు చేసుకుంటున్న సభగా భావిస్తూ పెద్ద ఎత్తున జనం వచ్చేలా బాధ్యత తీసుకోవాలని సూచించారు...

## ఘనంగా మొదలై ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమజ్జనాలు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 08:** అనపర్తి కుమ్మర వీధిలోని సురేష్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. నిమజ్జనోత్సవం మంగళ వాయిద్యాలు, డప్పు, వాయిద్యాలు బ్యాండ్ మేళాలు, యువకుల నృత్యాలు నడుమ బాణసంచా కాల్పుల మధ్య శోభాయాత్రను కన్నుల పండువగా నిర్వహించారు. వివిధ వేష ధారణలు ధరించి ఊరంతా వినాయకుడుని ఊరేగించి మండప కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విచ్చేసిన భక్త జన సందోహంతో నిమజ్జనం చేయడం జరిగింది. నిమజ్జన సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బంధ వస్తే ఏర్పాటు చేశారు.కాగా దీనికి ముందు గణేష్ లడ్డు డ్రా తీయగా అనపర్తి కి చెందిన తేలు శ్రీను కు దక్కడం విశేషం. సుమారు 58 కేజీల లడ్డూను వినాయక చవితి రోజున గణేష్ చేతిలో పెట్టగా ఆదివారం నిర్వహించిన డ్రాలో తేలు శ్రీను కు గణపతి లడ్డు దక్కింది. డ్రాలో లడ్డు దక్కించుకున్న తేలు శ్రీను దంపతులను మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, కొవ్వూరి వెంకటరామారెడ్డి, బాల భక్త బృందం గణపతి ఆలయ కమిటీ అధ్యక్షులు కలిదిండి సురేష్, భోగి రెడ్డి రాధ, వీరన్న, సంజీవ్, కర్రి సూర్యనారాయణ రెడ్డి (సూరి) తదితరులు శాలువా కప్పి సత్కరించారు.ఈ సందర్భంగా తేలు శ్రీను మాట్లాడుతూ గణపతి కి నైవేద్యంగా సమర్పించిన లడ్డు డ్రాలో దక్కించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని ఇది దేవుడి అనుగ్రహానికి, శ్రేయసకు ప్రతీక అని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# పోలీస్ శాఖకు ప్రజలు సహకరించాలి

**- ఈనెల 10 వ తేదీన అనంతపురంలో జరిగే సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభ నేపథ్యంలో ఆ ఒక్కరోజు వాహనదారులు ఈకింది ఆంక్షలు పాటించి పోలీసులతో సహకరించండి :**

**- జిల్లా ఎస్పీ పి.జగదీష్**



**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 8 :**అనంతపురం జిల్లా అనంతపురం నగరంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈనెల 10వ తారీఖున సూపర్ హిట్ విజయోత్సవ సభ జరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా కొన్ని ట్రాఫిక్ చర్యలు వాహనాలను రాకపోకలకు కొనసాగించేందుకు కొన్ని చర్యలు తీసుకున్నామని ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించాలని అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు, ఇతర ప్రజాప్రతినిధులు మరియు భారీ ఎత్తున ప్రజలు సదరు విజయోత్సవ సభలో పాల్గొనే అవకాశమున్నందున వాహనాల రాకపోకలు కొనసాగేందుకు పోలీసు వారు సూచించిన ఆంక్షలు తప్పకుండా పాటించి సహకరించాలని విజ్ఞప్తి. హైదరాబాద్ - బెంగళూరు వైపు వెళ్లే వాహనాలు అనంతపురం టౌన్ నుండి కాకుండా వడియంపేట బుక్కరాయసముద్రం - నాయనపల్లి క్రాస్ -నార్పల క్రాస్ - బత్తలపల్లి - ధర్మవరం - ఎన్ఎస్ గేట్ NH-44 మార్గంలో ప్రయాణించాలి. కర్నూల్ - తిరుపతి/చెన్నై వెళ్లే వాహనాలు అనంతపురం టౌన్ నుండి కాకుండా వడియంపేట - బుక్కరాయసముద్రం - నాయనపల్లి క్రాస్ - నార్పల క్రాస్ - బత్తలపల్లి - కదిరి - మదనపల్లె మార్గంలో ప్రయాణించాలి. బళ్లారి - బెంగళూరు వెళ్లే వాహనాలు అనంతపురం టౌన్ నుండి కాకుండా చెల్లికేర - తుమ్కూరు - నెలమంగళ - బెంగళూరు మార్గంలో ప్రయాణించాలి. బెంగళూరు - హైదరాబాద్ వెళ్లే వాహనాలు అనంతపురం టౌన్ నుండి కాకుండా ఎన్ఎస్ గేట్ - ధర్మవరం - బత్తలపల్లి - నార్పల క్రాస్ - నాయనపల్లి క్రాస్ - బుక్కరాయసముద్రం - వడియంపేట NH-44 మార్గంలో ప్రయాణించాలి.

తిరుపతి/చెన్నై కర్నూల్ వెళ్లే వాహనాలు అనంతపురం టౌన్ తప్పించుకుని కదిరి - బత్తలపల్లి - నార్పల క్రాస్ - నాయనపల్లి క్రాస్ - బుక్కరాయసముద్రం - వడియంపేట - NH-44 మార్గంలో ప్రయాణించాలి. బెంగళూరు , బళ్లారి వెళ్లే వాహనాలు అనంతపురం తప్పించుకుని బెంగళూరు - నెలమంగళ - తుమ్కూరు - చెల్లికేర మార్గంలో ప్రయాణించాలి.

## సూపర్ సిక్స్ విజయవంతం చేయండి

**- టీడీపీ నాయకులు పల్లెం కృష్ణ పిలుపు**



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 8:** ఈనెల 10 వతేది రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అనంతపురం లో జరిగే సూపర్ సిక్స్ కార్యక్రమం నకు విచ్చేస్తున్న సందర్భంగా ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతూ ధర్మవరం 15 వార్డులో చేనేత టీడీపీ నాయకులు పల్లెం కృష్ణ పిలుపు నిచ్చారు. కూటమి ప్రభుత్వం సాధించిన విజయం అని ఆయన అన్నారు. చేనేత రంగం నుంచి అనేకమంది మహిళలు సైతం ఈ కార్యక్రమం లో పాల్గొంటారని అన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనంత పర్యటన విజయవంతం చేద్దాం!

**- జనసేన నాయకులు**




**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 8:** సోమవారం జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన సూపర్ సిక్స్ సూపర్ హిట్సమావేశంలో రాష్ట్ర మంత్రివర్యులు రాంప్రసాద్ రెడ్డి సార్ తో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి బత్తలపల్లి మండలం బిజెపి మాజీ కన్వీనర్ ఆకులేటి వీరనారప్ప జనసేన పార్టీ 25 వ వార్డు ఇంచార్జ్ బీసీ మల్లన్న తదితర నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 10 వతేది అనంతపురం విచ్చేస్తున్న సందర్భంగా ఈ పర్యటన కూటమి నాయకులు అందరూ విజయవంతం చేయాలన్నారు.

## పెరిగిన నిత్యావసరాల ధరలు నియంత్రించాలని డిమాండ్



**కనిగిరి సెప్టెంబర్ 8 అంకుశం న్యూస్ :**కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) పామూరు కమిటీ ఆధ్వర్యంలో ప్రజల నుంచి సంతకాలు సేకరించి స్థానిక తహసీల్దార్ రామచంద్రుని వాసుదేవరావుకు సోమవారం అందించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఎస్ డి షర్మిల మాట్లాడుతూ పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, పేద మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ధరలను నియంత్రించే దానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా రేషన్ షాపుల ద్వారా ఇస్తున్నటువంటి సరుకుల సంఖ్యను పెంచాలని 16 రకాల నిత్యావసర సరుకులను ప్రజలకు సబ్సిడీకి అందించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పామూరు పట్టణ కార్యదర్శి కే ధనలక్ష్మి, అధ్యక్షురాలు ఎస్.కె మస్తానమ్మ, నాయకురాలు ఎస్ డి ఖాదరున్నిసా, ఎస్ డి రమీజా స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## అన్నదాత పోరు పోస్టర్ ను ఆవిష్కరించిన ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామి రెడ్డి



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 8:** ధర్మవరంలో 9వ తేదీన కేతిరెడ్డి కార్యాలయం నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు రైతులతో కలసి అన్నదాత పోరు కార్యక్రమం నిర్వహించనున్నారు .మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల ఎరువుల కోతలపై 9వ తేదీన అన్నదాత పోరు కార్యక్రమం జరగనున్నది. ఈ నేపథ్యంలో కేతిరెడ్డి వెంకటరామి రెడ్డి గారు సోమవారం తన కార్యాలయం నందు వైయస్సార్సీ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి అన్నదాత పోరు కార్యక్రమం యొక్క పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేతిరెడ్డి వెంకటరామి రెడ్డి గారు మాట్లాడుతూ రైతులకు అవసరమైన యూరియా,ఎరువులను వెంటనే పంపిణీ చేయాలనీ, ఎరువులు పక్కదోవ పట్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి, ఉచిత పంటల భీమా పునరుద్దించాలని తెలియచేసారు..

# అర్జీదారులకు న్యాయం చేయండి

**- అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు.**

**- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**




**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి , సెప్టెంబర్,8 :**శ్రీ సత్య సాయి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ప్రజల నుంచి తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో వచ్చే అర్జీదారుల సమస్యలను.. అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపుహాల్లో.. ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ తోపాటు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ , ఇంఛార్జి డిఆర్వో సూర్యనారాయణ రెడ్డి, పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ,డిపివో సమత హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ.... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు భూ సమస్యల పరిష్కారం, రేషన్ కార్డులు, ఇంటి పట్టాల మంజూరు, పెన్షన్ ల మంజూరు తదితర అంశాలతో కూడిన వినతులను సమర్పించారు. ఈ రోజు కార్యక్రమంలో పుట్టపర్తి-62 , పెనుకొండ-91, ధర్మవరం-44, మరియు కదిరి-36 అర్జీలు, మొత్తం 233 అర్జీలను స్వీకరించడం జరిగిందని తెలిపారు.

# అనంతడంపింగ్ యార్డ్ లో బయోమైనింగ్ పనుల్ని ఆకస్మికంగా తనిఖీ

**– డంపింగ్ యార్డ్ స్థానంలో అద్భుతమైన పార్కును ఏర్పాటు చేస్తాం.. మంత్రి నారాయణ**

**– 30ఏళ్ల డంపింగ్ యార్డ్ సమస్యకు పరిష్కారం చూపిస్తున్నాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి**





**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 8:** రాష్ట్రంలో 123 మున్సిపాలిటీల్లో చెత్త పన్ను వేసి, 85 లక్షల టన్నులు చెత్త పెట్టి పోయారని.. వైసీపీపై మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ విమర్శలు చేశారు. అనంతపురం డంపింగ్ యార్డ్ లో జరుగుతున్న బయోమైనింగ్ పనులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్ లతో కలిసి ఈ పనులను పరిశీలించారు. రోజుకి ఎంత చెత్త తరలిస్తున్నారు.. ఇప్పటివరకు ఎంత పూర్తైంది, మిగిలిన వాటిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారన్నది మంత్రి నారాయణ ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ నిన్నటి వరకు 78 వేల టన్నుల చెత్తను క్లియర్ చేశారని చెప్పారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దీనిని తరలిస్తున్నట్లు చెప్పారు. ఈ డంపింగ్ యార్డ్ స్థానంలో పార్క్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి అడిగారని.. కచ్చితంగా ఇక్కడ ఒక అద్భుతమైన పార్క్ ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించి.. కలెక్టర్ ఇతర అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో అమృత్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ కింద కేంద్రం నుంచి పెద్ద ఎత్తున నిధులు వచ్చినప్పటికీ దానిని రాష్ట్ర ప్రభుత్వం తరపున నిధులు ఇవ్వకుండా అభివృద్ధికి ఆటంకంగా మార్చారన్నారు. ప్రస్తుతం ఈ రెండు ప్రాజెక్టుల కింద పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్యం కింద నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. 10 లక్షల కోట్ల రూపాయలు అప్పులు పెట్టి.. ఖజానా ఖాళీ చేసి వెళ్లినా.. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసి సూపర్ హిట్ చేశామన్నారు. మిగిలిన హామీలు కూడా కొద్ది రోజుల్లోనే అమలు చేస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా సమస్యగా ఉన్న డంపింగ్ యార్డ్ లో చెత్తను పూర్తిగా తరలిస్తున్నట్లు చెప్పారు. వైసిపి ప్రభుత్వం లో రెండు లక్షల టన్నుల మేర చెత్త ఉంటే.. దానిని తరలించామని రికార్డుల్లో చూపి డబ్బులు కాజేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి నారాయణ చొరవతో ఇక్కడ బయో మైనింగ్ పనులు మొదలు పెట్టమన్నారు. ప్రస్తుతం నాలుగు మిషన్లతో పనులు జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే 60 శాతం చెత్త తరలించినట్లు చెప్పారు. 85 లక్షల టన్నుల చెత్తను అక్టోబర్ 2 నాటికి తరలించి డంపింగ్ యార్డ్ స్థానంలో పార్కు తీసుకొస్తామన్నారు. దీనిపై స్థానిక ప్రజలు తమ కార్యాలయానికి వచ్చి కూడా ధన్యవాదాలు చెబుతున్నారన్నారు. నగర ప్రజలకు ఇంత మంచి చేస్తున్న మంత్రి నారాయణకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. మరోవైపు స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో పేరుకుపోయిన చెత్తను తరలిస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం మంత్రి నారాయణ అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ఇప్పటికే 90 శాతం చెత్తను ప్రాసెస్ చేసి సాలిడ్ వేస్ట్ ను సిమెంట్ ఫ్యాక్టరీలు ఇతర వాటికి తరలిస్తున్నట్లు చెప్పారు. స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ కింద రాష్ట్రంలో ఆరు వెస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లను తీసుకొస్తున్నట్లు చెప్పారు. దీని ద్వారా క్లస్టర్ల పరిధిలో ఎక్కడా చెత్త లేకుండా చేసి దేశంలోనే ఏపీని రోల్ మోడల్ గా నిలబెడుతామన్నారు. రాష్ట్రంలో ప్రతి పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా మారుస్తామని వారు స్పష్టం చేశారు..

# గురుకులాలను అభివృద్ధి చేస్తున్నాం

**– రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**– గురుకులాల్లో ఆరోగ్య భద్రత కూడిన నాణ్యమైన విద్య**

**– పెనుకొండ ఎంజేపీ స్కూల్లో స్మార్ట్ పే ఫోన్లను ప్రారంభించిన మంత్రి**

**– తల్లిదండ్రులతో మాట్లాడుకునే అవకాశం : మంత్రి సవిత**







**అంకుశం న్యూస్ పెనుకొండ సెప్టెంబర్ 8 :** రాష్ట్రంలో నాణ్యమైన విద్య అందించడంతో కార్పొరేట్ విద్యా సంస్థలతో జ్యోతీరావు పూలే గురుకుల పాఠశాల పోటాపడుతున్నాయని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. కార్పొరేట్ విద్యా సంస్థల కంటే ఎంజేపీ స్కూళ్లకే డిమాండ్ ఎక్కువగా ఉందని వెల్లడించారు. బీసీ బిడ్డలకు ఆరోగ్య భద్రతతో కూడిన విద్య అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టంచేశారు పెనుకొండలోని రొద్దం-2 ఎంజేపీ స్కూల్లో స్మార్ట్ పే ఫోన్లను ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులతో కలిసి మంత్రి సవిత సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉన్న 110 ఎంజేపీ స్కూళ్లో 700ల వరకూ స్మార్ట్ పే ఫోన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ ఫోన్ల ద్వారా తమ తల్లిదండ్రులతో విద్యార్థులు రోజూ మాట్లాడుకునే అవకాశం కల్పించామన్నారు. ఒక్కో గురుకుల పాఠశాలలో ఆరు చొప్పున పే ఫోన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థికీ స్మార్ట్ కార్డు అందజేస్తామని, ఆ కార్డులో తల్లిదండ్రులు సూచించిన నాలుగు నెంబర్లు పొందుపరుచుతామన్నారు. ఆ నెంబర్లకే విద్యార్థులు తమకు కేటాయించిన సమయంలో మాట్లాడుకునే అవకాశం ఉంటుందన్నారు.

**ఎంజేపీలో నాణ్యమైన విద్య**

రాష్ట్రంలో పేరొందిన కార్పొరేట్ విద్యా సంస్థలతో ధీటుగా సౌకర్యాలు కల్పిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. టెన్త్, ఇంటర్ లో కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా మిగిలిన ప్రభుత్వ సంక్షేమ గురుకులా కంటే ఎంజేపీ స్కూళ్ల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. అందుకే బీసీ గురుకులాల రాష్ట్రంలో విపరీతమైన డిమాండ్ ఉందని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత బీసీ హాస్టళ్లు, ఎంజేపీ గురుకులాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో ఫోన్లో మాట్లాడిన మంత్రిస్మార్ట్ పే ఫోన్లను ప్రారంభించిన అనంతరం మంత్రి సవిత విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు.

# చంద్రబాబు సభలో ఎటువంటి లోపాలు లేకుండా చూస్తాం

**– సూపర్ సిక్స్ – సూపర్ హిట్ సభ కోసం విస్తృతమైన ఏర్పాట్లు**

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఎస్పీ జగదీష్**





**అనంతపురం, సెప్టెంబర్ 08 :** అనంతపురం జిల్లా అనంతపురం నగరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొనే సూపర్ సిక్స్ – సూపర్ హిట్ సభ కోసం విస్తృతమైన ఏర్పాట్లు చేపట్టడం జరుగుతోందని ఎటువంటి లోపాలు లేకుండా పకడ్బందీగా నిర్వహిస్తామని పటిష్ట భద్రత ఉంటుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, జిల్లా ఎస్పీ పి జగదీష్ పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి అనంతపురం జిల్లా పర్యటన నేపథ్యంలో సోమవారం నగరంలోని అనంతపురం – బెంగుళూరు జాతీయ రహదారిలో టాటా మోటార్స్ ఎదురుగానున్న స్థలంలో ఏర్పాటు చేస్తున్న రెండు హెలిప్యాడ్ లలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, సీఎం సెక్యూరిటీ అధికారులు తదితరులు పరిశీలించారు. అనంతరం శ్రీనగర్ కాలనీలో ఉన్న జిఎంఆర్ గ్రౌండ్స్ వద్ద నిర్వహించే సూపర్ సిక్స్ – సూపర్ హిట్ బహిరంగ సభ ఏర్పాట్లను ఎమ్మెల్సీ, ముఖ్యమంత్రి పర్యటన కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ, జిల్లా కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్, సీఎం సెక్యూరిటీ అధికారులు పరిశీలించారు.

ఈ సందర్భంగా మీడియాతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , పలువురు మంత్రులు, శాసన మండలి,శాసన సభ్యులు, డైరెక్టర్లు, తదితర ప్రజా ప్రతినిధులు ఈనెల 10వ తేదీన నగరంలో నిర్వహించే సూపర్ సిక్స్ – సూపర్ హిట్ సభలో పాల్గొనేందుకు వస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీతో కలిసి ముందస్తు ఏర్పాట్ల, సెక్యూరిటీ పరిశీలన చేస్తున్నామన్నారు. హెలిప్యాడ్, ప్రధాన వేదిక, ముఖ్యమంత్రి వెళ్లే రూట్లను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం కోసం చాలా విస్తృతమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఇందుకు సంబంధించి మూమెంట్ ప్లాన్, ట్రాఫిక్, అనంతపురం నగర ప్రజలకు ఇవ్వాల్సిన సూచనలు రేపు ఇస్తామన్నారు. జిల్లా ఎస్పీ తో పాటు తాను ఒక ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ఎవరికీ ఇబ్బంది లేకుండా సజావుగా, ప్రశాంతంగా జరిగేలా అన్ని రకాల ఏర్పాట్లు జిల్లా యంత్రాంగం నుంచి చేయడం జరిగిందని పేర్కొన్నారు. పోలీస్ నుంచి డిజీ వస్తున్నారని, వివిధ ఐపీఎస్ అధికారులు, సీనియర్ అధికారులు అందరూ సెక్యూరిటీ ప్రణాళికను తయారు చేయడం జరిగిందన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న ప్రజలు సురక్షితంగా ఇక్కడికి చేరుకోవడం, కార్యక్రమాన్ని చూసుకొని వారు సురక్షితంగా తిరిగి వెళ్లాలన్నారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా జిల్లా యంత్రాంగం, పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమం నిర్వహించే రోజు చుట్టుపక్కల ఉన్న ప్రజలు పోలీసు వారు ఇస్తున్న ట్రాఫిక్ మూమెంట్, డైవర్షన్ ప్లాన్ ని ఒకసారి గమనించాలని, దాని ప్రకారం ప్రణాళిక వేసుకోవాలన్నారు. జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ నంబర్, పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ కూడా ఇస్తామని, ఎవరు ఎక్కడైనా ఇబ్బందులు ఎదుర్కొంటే దయచేసి మాకు ఫోన్ చేయాలన్నారు. ప్రభుత్వాసుపత్రులు చుట్టుపక్కల ఉన్నవి, యధావిధిగా పనిచేస్తాయని, ఇందుకు సిబ్బందిని కూడా పెట్టడం జరిగిందని, అప్రమత్తంగా కూడా పనిచేస్తారని, అంబులెన్సులు ఏర్పాటు, ఆసుపత్రికి వెళ్లి వచ్చే దారులు ఎక్కడ కూడా ఇబ్బంది ఉండదని తెలిపారు. అంతకుముందు డిప్యూటీ సీఎం హెలిప్యాడ్ వద్ద కాంపౌండ్ తొలగించి బ్యారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. హెలిప్యాడ్ వద్ద ఉన్న వైర్లు తొలగించాలని, జంగిల్ క్లియరెన్స్ చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. మంగళవారం కాన్వాయ్ రిహార్సల్స్, ట్రయల్ ల్యాండింగ్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అహుడా చైర్మన్ టి.సి.వరుణ్, డీఎఫ్ఓ విగ్నేష్ అప్పావు, ఆర్డీఓలు కేశవ నాయుడు, వసంతబాబు, శ్రీనివాస్, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డిఎంహెచ్ఓ డా. ఈబి.దేవి, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, ఈఈ రాజగోపాల్, డిఈ కాటమయ్య, డిపిఓ నాగరాజునాయుడు, సర్వే ఎడి రూప్ల నాయక్, తహసీల్దార్లు హరికుమార్, మహబూబ్ భాష, మండల సర్వేయర్ రఘునాథ్, తదితరులు పాల్గొన్నారు.

## లేఖర్ గా,విలేఖర్ గా సమాజా సేవలు అందిస్తున్న నాగిరెడ్డి కి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘన సత్కారం

**– వాసవి క్లబ్ సేవలు స్ఫూర్తిదాయకం**




**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 08:** సమాజహితం కోరుతూ, అనేక మంచి సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ, పేద ప్రజలకు సాయం చేస్తూ మానవ సేవే మాధవ సేవగా వాసవి ఆదర్శ క్లబ్ చేస్తున్న సేవ కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని ప్రముఖ దస్తావేజుల లేఖరి, సీనియర్ పాత్రికేయులు కర్రి నాగేశ్వరరెడ్డి అన్నారు. అనపర్తి చెందిన వాసవి ఆదర్శ క్లబ్ ఆధ్వర్యంలో వాసవి వారోత్సవాల్లో భాగంగా సీనియర్ పాత్రికేయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. వాసవి ఆదర్శ క్లబ్ అనపర్తి శాఖ అధ్యక్షురాలు మన్యం పద్మావతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ, సమాజ అభివృద్ధిలో మీడియా పాత్ర చాల కీలకమని, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సమాజ శ్రేయస్సుకు కృషి చేస్తున్న పాత్రికేయులకు అభినందనలు తెలిపారు. అనంతరం కర్రి నాగేశ్వరరెడ్డి ని దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు చెక్కా గౌరీ, చెక్కా సునీత, వెత్సా రత్నకుమారి, గ్రంధి సుజాత, కంచర్ల శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఉమా కొప్పు లింగేశ్వర స్వామి వారిని దర్శించుకుని, అన్నదాన కార్యక్రమంలోపాల్గొన్న ఎమ్మెల్యే బండారు



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 08:** ప్రఖ్యాత పుణ్యక్షేత్రం పలివెల శ్రీ ఉమా కొప్పు లింగేశ్వర స్వామి వారిని సోమవారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దర్శించుకున్నారు.ప్రతి సోమవారం ఆలయం వద్ద నిర్వహించే అన్నదాన కార్యక్రమం ప్రారంభించి ఏడాది గడవడంతో వార్షికోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.అన్నదానం అఖండ పుణ్యఫలమని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. అన్నదాన కమిటీని అభినందించారు. ఆలయ సాంప్రదాయాలతో దేవస్థానం అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవార్లకు ఎమ్మెల్యే బండారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు ఎమ్మెల్యేకు వేదాశీర్వాచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## రైతులకు యూరియా సరఫరాలో ప్రభుత్వం విఫలం.

**సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు**




**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 8:** ధర్మవరం పట్టణం నందు ఆర్డీవో కార్యాలయంలో సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి ఆర్ డి ఓ గారికి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా అన్న సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు రైతులకు యూరియాను అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ముసుగు మధు పేర్కొన్నారు. రైతాంగానికి సకాలంలో ఎరువులు అందించకపోవడం శోచనీయమన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. అధికారంలోకి రాకముందు రైతే రాజు,రైతు లేనిదే రాజ్యము లేదని గొప్ప గొప్ప ప్రగల్భాలు పలికారని, అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలు తుంగలో తొక్కరన్నారు.ప్రభుత్వ విధానాలతో రైతులు ప్రతి యేటా అప్పుల ఊబిలో కూరుకుపోయి కోలుకోలేని స్థితిలో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అగ్రహం వ్యక్తం చేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యలపై దృష్టి సారించి రైతుల డిమాండ్లను తక్షణమే పరిష్కారము చేయాల్సిన అవసరం ఉందన్నారు.జిల్లాలోని ప్రతి రైతుకు ప్రత్యామ్నాయ పంటలకు నాణ్యమైన విత్తనాలు ఉచితంగా అందించి జిల్లాకు తగినంత యూరియా రైతులకు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ విద్యుత్ మోటార్లకు,స్మార్ట్ మీటర్లు బిగించే ప్రక్రియను తక్షణం రద్దు చేయాలన్నారు. జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన పోలవరంతో పాటు రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల పూర్తికి అవసరమైన నిధులు విడుదల చేయాలన్నారు. ఎన్నికల వాగ్దానంగా ప్రకటించిన ప్రతి రైతుకు రూ. 20వేలు సాగుసాయం తక్షణం విడుదల చేయాలన్నారు.రైతు రుణ విమోచన చట్టం తెచ్చి,రైతుల రుణాలన్నింటిని ఒకే పర్యాయం మాఫీ చేయాలని,పాడి రైతులకు మద్దతు ధర కల్పించాలన్నారు.కౌలు రైతుల రక్షణకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం తెచ్చి,2013 భూ సేకరణ చట్టంలో రైతు వ్యతిరేక అంశాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.భీమా రుసుం ప్రభుత్వాలే భరించి ,50 సంవత్సరాలు నిండిన రైతులకు రూ.10 వేలు పెన్షన్ మంజూరు. చెయ్యాలన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రైతులతో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎర్రంశెట్టి రమణ, సహాయ కార్యదర్శి శ్రీనివాసులు, చేనేత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గుర్రం వెంకటస్వామి, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సకల రాజా,మహిళా సమైక్య లీడర్స్ లలితమ్మ, లింగమ్మ, ఈరమ్మ, ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్స్ కార్మిక సంఘం నాయకులు అధ్యక్షులు గోవిందరాజు, కార్యదర్శి అన్నం లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు తాజుద్దీన్, ఆదినారాయణ, మసూద్, బాబావలి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం లో సూపర్ సిక్స్ సభ సూపర్ హిట్ చేద్దాం!

**– జనసేన నాయకులు**



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 8:** ఈనెల 10 వతేది అనంతపురం లో జరగబోవు"సూపర్ సిక్స్ సూపర్ హిట్" విజయోత్సవ సభ సన్నాహాక కార్యక్రమంలో భాగంగా ఈ రోజు రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి నివాసానికి విచ్చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు.వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సదస్సు కు విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి కె. పవన్ కళ్యాణ్ లకు ఘనంగా స్వాగతం పలకాలని నిర్ణయించారు.